ప్రజాశక్తి
ఆదివారం 29 డిసెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

పోస్టింగుల కోసం బేరసారాలు

- అనివార్యంగా ఉత్తర 'దక్షిణ'లు
- కూటమి ప్రభుత్వంలోనూ మారని పంథా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని వివిధ శాఖల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి అధికారులకు వారు కావాల్సిన పోస్టింగ్ దక్కాలంటే అధికార పార్టీ నాయకుల సిఫార్సులు అనివార్యంగా మారాయి. ప్రతి చోటా స్థానిక ప్రజా ప్రతినిధులు ఇతర ముఖ్య నాయకుల సిఫార్సులతో పాటు వారికి ప్రస్తుతం ఇంత, భవిష్యత్తులో నెలకు ఇంత అని బేరసారాలు కొనసాగుతున్నాయి. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపిడివోతో పాటు వివిధ శాఖల్లో అధికారులతో పాటు ఇదేస్థాయిలో డివిజన్, జిల్లా స్థాయిలో కూడా పలువురు అధికారులు ఉత్తర, దక్షిణలతోనే పోస్టింగ్స్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక వేళ తాము ఉద్యోగం చేస్తున్న చోటే కొనసాగాలంటే తమకు పోటీ వచ్చిన అధికారి కన్నా ప్రజా ప్రతినిధులు, కీలక నేతలకు ఎక్కువ సమర్పిచుకుంటేనే కొనసాగే పరిస్థితి నెలకొంది.

ఒకరిద్దరు శాసనసభ్యులు మినహా ఉమ్మడి జిల్లాలో ఎక్కువ నియోజకవర్గాల్లో ఉత్తర దక్షిణలు తప్పడం లేదు. అలాగే జిల్లా స్థాయి పోస్టింగ్‌ల కోసం అయితే జిల్లా కేంద్రంతో పాటు సంబంధిత శాఖ మంత్రులు, ఉన్నత స్థాయి వ్యక్తులను ప్రసన్నం చేసుకోక తప్పడం లేదు. దీంతో ప్రభుత్వ శాఖల్లో అవినీతి గతంలో కన్నాభారీగా పెరిగిందన్న విమర్శలు వస్తున్నాయి. జిల్లా స్థాయిలో ఒక్కొ పోస్టుకు రూ.లక్షల్లో వెచ్చించి పోస్టింగ్స్ తెచ్చుకుంటున్న అధికారులు లేకపోలేదు. గుంటూరులో కీలక స్థానంలో పనిచేస్తున్న ఉమ్మడి జిల్లా అధికారి భార్య విశాఖ పట్నం కార్పొరేషన్‌లో పనిచేస్తున్నారు. ఆమె బంధువు టిడిపిలో విశాఖ జిల్లా నుంచే కీలక ప్రజా ప్రతినిధిగా ఉన్నారు. అయినా ఆయన కూడా ఆమెకు గుంటూరులో పోస్టింగ్ ఇప్పిస్తే భార్య, భర్త ఒకచోట ఉంటారని ఆశించినా స్థానిక నేతలు తమకు అనుకూలమైన అధికారికి అనుకూలంగా సిఫార్సు చేయడం వల్ల కీలక అధికారి సతీమణికి గుంటూరులో ఉద్యోగం చేసే అవకాశం దక్కలేదు. గుంటూరు మిర్చి యార్డు కార్యదర్శి పోస్టింగ్ కోసం ఆమె ప్రయత్నించగా ప్రస్తుత కార్యదర్శి ఆంజనేయులు ఇక్కడే కొనసాగేందుకు స్థానిక నాయకులందరిని తనకు అనుకూలంగా మార్చుకున్నారన్న ప్రచారం అధికార వర్గాల్లో జరుగుతోంది.

వివిధ శాఖల్లో గత ప్రభుత్వ హయాంలో నియమితులైన వారు చాలా మంది ఇప్పటికీ కొనసాగుతున్నారు. వీరిని మార్చడానికి స్థానికంగా ఉన్న నాయకులు ప్రయత్నిస్తున్నా రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులు, మంత్రులు అంగీకరించడం లేదు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా కేంద్రాల్లో దాదాపు మూడేళ్లుగా కొనసాగుతున్న వారిని త్వరలో బదిలీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇటీవల కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులను మార్చినా ఇంకా దాదాపు 30 శాఖల్లో పాత అధికారులే కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన ఉద్యోగుల బదిలీల్లో కూడా స్థానిక ప్రజా ప్రతినిధులతో సిఫార్సు లేఖలు తెచ్చిన వారికే పోస్టింగ్స్ ఇచ్చారన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఎవరు ఎక్కడికి వెళ్లాలన్న , వారు కోరుకున్న స్థానం పొందాలన్న ఉత్తర, దక్షిణాలు తప్పడం లేదు. దీంతో ఆయా శాఖల్లో అవినీతికూడా అదేస్థాయిలో పెరుగుతోంది.

ప్రజాందోళనకు విజయం

- గుంటూరులో స్మార్ట్ మీటర్లు తొలగింపు
- పోరాడిన ప్రజలకు అభినందనలు తెలిపిన సిపిఎం

వార్త మెయిన్‌లో

అప్పుకింద పంట తరలింపు..

- పురుగుమందు దుకాణ యజమాని చర్యతో కౌలురైతు మనస్థాపం
- పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - నకరికల్లు

అప్పు తీర్చాలంటూ పంటను పురుగులమందు దుకాణానికి చెందినవారు తీసుకెళ్లారు. దీన్ని తట్టుకోలేని కౌలురైతు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. మండలంలోని పాపిశెట్టిపాలెంలో శనివారం జరిగిన ఘటనపై బాధితుని కుటుంబీకులు, స్థానికుల వివరాల ప్రకారం.. పాపిశెట్టిపాలేనికి చెందిన చెన్నంశెట్టి కోటేశ్వరరావు నాలుగైదు ఎకరాలు కౌలుకు తీసుకుని కొన్నేళ్లుగా సాగు చేస్తున్నాడు. అయితే వరుస నష్టాల నేపథ్యంలో ఈ ఏడాది రెండెకరాలకే వ్యవసాయాన్ని పరిమితం చేసుకున్నాడు. ఈ క్రమంలో వరిసాగు కోసం మూడేళ్ల కిందట కుంకలగుంటలోని కనుమూరి రాజేంద్ర ప్రసాద్‌కు చెందిన ఫెర్టిలైజర్స్ దుకాణంలో రూ.2 లక్షల మందులు తెచ్చుకున్నాడు. ఈ అప్పును తీర్చడంలో భాగంగా ఒకసారి 60 బస్తాలు, మరోసారి 34 బస్తాల చొప్పున ధాన్యం, ఇంకోసారి రూ.50 వేల నగదును చెల్లించాడు. అప్పు ఇంకా ఎంత మిగిలి ఉందని మిగతా అప్పు ఎంత ఉందని షాపు యజమానిని అడగగా లెక్కలు తర్వాత చూద్దామన్నాడు. ఈ క్రమంలో కోటేశ్వరరావు తాను సాగు చేసిన రెండెకరాల్లో వరిని శుక్రవారం కోయించి

▶ 2లో

చికిత్స పొందుతున్న కౌలురైతు కోటేశ్వరావు

మైనింగ్‌కు వ్యతిరేకంగా కొండ వద్ద పేరేచర్ల గ్రామస్తుల నిరసన

ప్రజాశక్తి - మేడికొండూరు : అక్రమ మైనింగ్‌ను నిలిపేయాలని పేరేచర్ల తెల్లక్వారీ సమీపంలోని సింగరయ్య కొండ వద్ద పేరేచర్ల గ్రామస్తులు శనివారం ఆందోళనకు దిగారు. స్థానిక సింగరయ్య కొండవద్ద ప్రతిఏడాది తొలి ఏకాదశి నాడు తిరునాళ్ల నిర్వహిస్తుంటారు. చుట్టుపక్కల గ్రామాల నుండి జనం భారీగా వస్తుంటారు. సింగరయ్య కొండ సర్వేనంబర్ 155/ఏ1లో ఉన్న కొండపైన సింగరయ్య గుడి ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడ చేపట్టిన అక్రమమైనింగ్‌ను ఆపేయాలని, సింగరయ్య కొండను పరిరక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సింగరయ్యకొండ చుట్టుపక్కల 500 మీటర్ల వరకు బ్లాస్టింగ్ చేయకుండా, తవ్వకాలు చేపట్టకుండా చూడాలని రాజకీయాలకు అతీతంగా శనివారం నిరసన చేపట్టారు. కొండ మీద ఉన్న జలపాత కొలను ఇప్పటికే కనుమరుగైందని, క్వారియింగ్ కొనసాగితే సింగరయ్య కొండకూడా కనుమరుగవుతుందని ఆందోళన వెలిబుచ్చారు. సింగరయ్య కొండ ఆలయానికి ముప్పు లేకుండా అధికారులు సత్వరం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పేరేచర్ల మాజీ సర్పంచ్ గడ్డం రాంబాబు, మాజీ జెడ్‌పిటిసి పాములపాటి శివన్నారాయణ, మాజీ ఎంపిటిసి పాములపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

బాలోత్సవాలకు పండగ హోదా కోసం కృషి

- ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు
- అన్ని ప్రాంతాల విద్యార్థులూ భాగస్వాములయ్యేలా ఉద్యమ తరహాలో విస్తరణ
- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే అరవిందబాబు
- ఐఎఎస్‌లను తయారు చేసిన బాలోత్సవాలు : రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ
- ఉత్సాహపూరిత వాతావరణంలో పిల్లల పండుగ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు బాలోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన విద్యార్థుల్ని చూస్తుంటే కోటప్పకొండ తిరునాళ్లను తలపించేలా ఉందని అతిథులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. శని, ఆదివారాల్లో నిర్వహించనున్న బాలోత్సవం 2వ పిల్లల పండుగ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులో ఉన్న పాలడుగు నాగయ్య చౌదరి కొత్త రఘురామయ్య కళాశాలలో శనివారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. మొదటి రోజు పోటీలకు 5 వేల మందికి పైగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి హాజరవడంతో కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. లఘు నాటికలు, శాస్త్రీయ నత్యం, పాటలు, వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్, కోలాటం, హ్యాండ్ రైటింగ్, సైన్స్ ప్రయోగాలు, కథా రచన, కథా విశ్లేషణ, మ్యాప్, ఏకపాత్రాభినయం, మైమ్, మ్యాజిక్, మిమిక్రీ, డిబేట్, క్విజ్, అంతర్జాలంలో అన్వేషణ వంటి పోటీల్లో చిన్నారులు తమ

▶ 2లో

కోటప్పకొండను సందర్శించనున్న సిఎం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం యలమంద గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కోసం మంగళవారం రానున్న సిఎం చంద్రబాబు ఇదే క్రమంలో కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. ఈ మేరకు హెలిప్యాడ్, సభ ఏర్పాట్లను ఎమ్మెల్యేతోపాటు అధికారులు శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్‌డిఒ కె.మధులత ఇతర అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ సింగరాజు సాయికృష్ణకు పురస్కారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైద్య రంగంలో నాణ్యమైన వైద్య సేవలు, సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు నరసరావుపేట అనన్య హాస్పిటల్స్ అధినేత డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన టైమ్స్ ఐ కాన్స్ అఫ్ ది హెల్త్ కేర్ (పల్మనాలజి విభాగం)లో 2024 అవార్డుకు డాక్టర్ సాయికృష్ణను ఎంపిక చేసింది. శనివారం విజయవాడలో నగరంలో ఏర్పాటు చేసిన సభలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిజ్ ఎన్.వి రమణ నుండి పరస్కారాన్ని, సన్మానాన్ని సాయికృష్ణ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురస్కారం ద్వారా వైద్య రంగంలో, సామాజిక కార్యక్రమాల్లో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. సింగరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని చెప్పారు. డాక్టర్ సాయికృష్ణను పట్టణ వైద్యులు, సన్నిహితులు కలిసి అభినందనలు తెలిపారు.



భూములు ఆన్‌లైన్ చేయండి : రైతుసంఘం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పమిడిమర్రులో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతుల భూములు ఆన్లైన్ సమస్యల పరిష్కరించాలని, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని రైతు సంఘం కోరింది. ఈ మేరకు గ్రామంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులకు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, నాయకులు ఈవూరి మస్తాన్‌రెడ్డి, రైతులు వినతిపత్రం ఇచ్చారు.

అప్పుకింద పంట తరలింపు..

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యాన్ని కుప్పలుగా పోశారు. అదేరోజు మందుల షాపు గుమస్తా కళం వద్దకు వచ్చి షాపులో ఇంకా బాకీ ఉందని, దానికి ప్రతిగా ధాన్యం తీసుకెళ్తామని చెప్పాడు. రబీ సాగు చేస్తానని, ఆ పంట అమ్మి బాకీ తీరుస్తానని కోటేశ్వరరావు బతిమాలినా వినకుండా 80 బస్తాల వరి పంటను గుమస్తా ట్రాక్టర్లలో తీసుకెళ్లాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన కోటేశ్వరరావు శనివారం ఉదయం తన ఇంట్లోనే పురుగుల మందు తాగడంతో గమనించిన అతని భార్య వెంటనే నరసరావుపేటలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. దీనిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

విద్యార్థినులతో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే తదితరులు

వైద్యశిబిరం వద్ద నిర్వాహకులు

బాలోత్సవాలకు పండగ హోదా కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పల్నాడు బాలోత్సవం కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ బాలోత్సవం తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం, నాయకత్వ లక్షణాలు, పోటీతత్వం పెరుగుతాయని చెప్పారు. వీటి నిర్వహణకు తన సహకారంతోపాటు విద్యా శాఖ మంత్రితో మాట్లాడి బాలోత్సవాలకు ప్రభుత్వ పండగ హోదా కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. పోటీల్లో ఓడిపోయిన, పరీక్షల్లో ఫెయిల్ అయినా నిరాశకు గురవకుండా ధైర్యంగా ఉండాలని, పట్టుదలతో ప్రయత్నించి లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఎటువంటి సమస్యనైనా చెప్పగలిగే వాతావరణాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కల్పించాలని సూచించారు.

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో చిన్నారులు కంప్యూటర్ టీవీ, సెల్‌ఫోన్ల పట్ల ఆకర్షితులై ఆటపాటలు విజ్ఞానదాయక కార్యక్రమాలకు దూరమవుతున్నారని చెప్పారు. యాంత్రికంగా తయారవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మార్కులు, ర్యాంకులే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పిల్లల భాగస్వాములైతేనే మానసిక పరిపక్వత వస్తుందన్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా ఎన్నో వ్యయ ప్రయాసలతో బాలోత్సవం కమిటీ ఈ పండుగలను నిర్వహిస్తోందని, ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులూ సహకరించాలని కోరారు. పిల్లల మానసిక వికాసానికి తోడ్పడుతున్న బాలోత్సవ కార్యక్రమాలను ఉద్యమ తరహాలో విస్తరింపజేయాలన్నారు. మారిన విద్యా పరిస్థితుల్లో పిల్లలు తమ బాల్యాన్ని కోల్పోతున్నారని, ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులకు ఆసక్తి కలిగించే అంశాలేమి ఉండడం లేదని చెప్పారు. ఈ పరిస్థితుల్లో మార్పు తేవాల్సిన అవసరం ఉందన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో వెనుకబడిన గ్రామాల విద్యార్థులతో పాటు ఇతర నియోజకవర్గాల్లోని వెనుకబడిన గ్రామాల నుండి కూడా విద్యార్థులను ప్రోత్సహించి బాలోత్సవాల్లో పాల్గొనేలా కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.

బాలోత్సవాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ బాలోత్సవం కార్యక్రమాల్లో భాగంగా క్విజ్, ఇతర పోటీల్లో పాల్గొని నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం ద్వారా ఐఎఎస్ కాగలిగానని రంజిత్ బాషా చెప్పారని తెలిపారు. ఎంతోమంది బాలోత్సవాల ద్వారా స్ఫూర్తి పొంది తమకు ఇష్టమైన రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. నేటి కార్పొరేట్ విద్యావ్యవస్థలో ర్యాంకులు, మార్కులు తప్ప పిల్లలలను ఒకచోట చేర్చడం, ప్రతిభను కనబరిచే వేదికలు ఏర్పాటు చేయకపోవడంతో పిల్లల ప్రపంచం కుచించుకుపోతోందన్నారు. ఈ నేపథ్యంలో భావి భారత పౌరుల్లోని కళలు, ప్రతిభాపాతవాలను వెలికితీసేందుకు బాలోత్సవం కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 75 లక్షల మందికి పైగా విద్యార్థులు హైస్కూల్ విద్యను అభ్యసిస్తున్నారని, బాలోత్సవం మాదిరి ఆటలు, పాటలు, కోలాటం, బొమ్మలు తయారీ, వ్యాసరచన పోటీలు, గ్రంథాలయాలు, ఎన్‌సిసి, స్కౌట్ వంటి వాటిని విద్యావిధానంలో మళ్లీ ప్రవేశపెట్టేలా విధానాలు మారాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బాలల అకాడమీ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు.

పల్నాడు బాలోత్సవం కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు మాట్లాడుతూ గతేడాది నిర్వహించిన బాలోత్సవం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో జరుగుతున్న బాలోత్సవాల్లో ద్వితీయ స్థానం సాధించిందని, ఈ ఏడాది అంతకంటే మెరుగ్గా నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పల్నాడు బాలోత్సవాల గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్ ఆర్కే ప్రసాద్, అధ్యక్షుడు సిహెచ్.రాజారెడ్డి, కోశాధికారి కోయా రామారావు, కమిటీ సభ్యులు ఎ.భాగేశ్వరిదేవి, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, గౌస్ మొహిద్దీన్, సాంబశివరావు, బాలాజీ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పల్నాడు విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు కామినేని రామారావు, షేక్ మస్తాన్‌వలి, ఎన్.ఆంజనేయులు,నాయక్, డి.శివకుమారి, ఆంజనేయరాజు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్, కపిలవాయి విజయ్ కుమార్, గుత్తా అంకమ్మ చౌదరి, వాసిరెడ్డి రవి పాల్గొన్నారు.

సత్కరిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు, అతిథులు

సమాజం బాగుంటేనే మనమూ బాగుంటాం

- ఆధునిక కోర్సులతో పాటు సాంప్రదాయ కోర్సులకూ యూనివర్శిటీలు ప్రాధాన్యమివ్వాలి
- ఎఎన్‌యు పూర్వ విద్యార్థుల సంఘం సమావేశంలో భారత ప్రధాన మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

మాట్లాడుతున్న జస్టిస్ ఎన్‌వి రమణ

సమాజం సంతోషంగా ఉంటే మనం కూడా ఆనందమయ జీవితాన్ని గడుపుతామని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వి .రమణ అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం డైక్‌మన్ ఆడిటోరియంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి సంఘం డైరెక్టర్ ఆచార్య జి వి ఎస్ ఆర్. ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ ఎన్వి రమణ మాట్లాడుతూ సమాజంలో అల్లర్లు, గొడవలు, కొట్లాటలు ఉంటే మనందరం సుఖమైన జీవితాన్ని గడపలేమన్నారు. ధన సంపాదన ముఖ్యమైనా దానికన్నా సమాజ హితానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాతభాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మనలోని భావాలను మాతృభాష ద్వారా వ్యక్తపరిస్తే అందులో కనిపించే భావోద్వేగం సరైన క్రమంలో చెప్పగలుగుతామని చెప్పారు. నేటి రోజుల్లో అధికంగా వినియోగిస్తున్న సోషల్ మీడియా ద్వారా కూడా మాతృభాషలోనే కార్యకలాపాలు సాగిస్తే మాతృభాషకు పూర్వవైభవం తెచ్చిన వారిలా మిగులుతారని సూచించారు. దేశ విదేశాల్లో ఎక్కడున్నా మాతృభాషను మాత్రం మరువద్దని సూచించారు. అత్యున్నత స్థాయి ఉద్యోగాల వైపు పైనుంచి మీరు మాతభాష తోపాటు ఇతర భాషను కూడా అభిమానించాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు నేడు కోర్సులు పూర్తి కాగానే విద్యార్థులు ఉద్యోగాలతో బయటకు రావాలి అనే ఆలోచనతో ఇంజినీరింగ్ టెక్నాలజీ, ఫార్మసీ వంటి ఆధునిక కోర్సులను అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు కానీ, సంప్రదాయ కోర్సులు కూడా ఎంతో ముఖ్యమన్నారు. అందులో తెలుగు, సంస్కృతం, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ వంటి సంప్రదాయ కోర్సులపై దృష్టి సారించాలని సూచించారు. మేము చదువుకునే రోజుల్లో అల్లర్లతో కూడిన ఆటపాటలు ఉంటాయి కానీ ర్యాగింగ్ లేదన్నారు. రేకుల షెడ్యూల్లో తమకు తరగతులు జరిగేవని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉండాలని ఆ నాయకత్వ లక్షణాలు వ్యక్తిగత హోదాని వ్యక్తిత్వాన్ని పెంపొందించేలా ఉండాలి కానీ ఇతరుల పట్ల, ఇతర వ్యాపకాల పట్ల ఉండకూడదని సూచించారు. విద్యార్థి నాయకులుగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తాము ఎక్కువ సమయం కేటాయించినట్లు గుర్తు చేశారు. అధ్యాపకులు తమతో స్నేహంగా సోదరభావంతో ఉండే వాళ్లమని అన్నారు. విద్యార్థి జీవితం ఎంతో మధురమైందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాలను నెరవేర్చుకునే క్రమంలో కృషి పట్టుదల అంకితభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తాను డిగ్రీ పూర్తి కాగానే జర్నలిజం మీద ఆసక్తి ఉండటంతో విలేకరిగా పనిచేశానని, ఆ రోజుల్లో జర్నలిజం వృత్తికి ఎంతో గౌరవం ఉండేదని సూచించారు. ఆ తర్వాత న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించి ఈ స్థాయికి ఎదిగినట్లు పేర్కొన్నారు. వృత్తి పట్ల నిబద్ధత ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చున్నారు. ఇన్చార్జి వీసి ఆచార్య కె.గంగాధర రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిది అన్నారు. యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది దేశ విదేశాల్లో స్థిరపడ్డారని చెప్పారు. ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె.రత్నషీలా మణి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం గడిచిన 48 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరు వారి వారి స్థాయిలో సహకారం అందించారని పేర్కొన్నారు. ఉన్నత శిఖరాల వైపు పయనించిన ఎందరో పూర్వ విద్యార్థులు వర్సిటీకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘ సమావేశాలు నిరంతరం కొనసాగేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు చెప్పారు.

సైబర్ పోలీసులని కాల్ చేస్తే ఓటీపీ చెప్పకండి

ప్లాట్లు అమ్మకానికి కలవు

అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మంగళగిరి అమరావతి పక్కన ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. ప్లాట్లు 1124, 1127, 393, 597 197 చదరపు గజాలు. 120 అడుగుల రోడ్డు ముఖంగా, IT SEZకి చాలా సమీపంలో ఉంది. రాజా 9959850405

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టు నందు ..

ఐపి నెం.50/2022

బిట్వీన్:-

యలగాల అంజయ్య .... పిటిషనర్

మరియు

చిట్టిపోయిన పూర్ణయ్య మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్

To,

R18) కక్కెర శేషమ్మ w/o మోహనరావు, D.No:1-36, తిమ్మాపురం గ్రామం,యడ్లపాడు మండలం, చిలకలూరిపేట, జెసిజెసి పల్నాడు జిల్లా.

R26) కుంభా శ్రీరాములు S/o కోటయ్య, D.No:3-33, మోపూరి వారిపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

సదరు పైనెంబర్ ఇన్సాల్వెన్సీ పిటిషన్లో రెస్పాండెంట్లకు పిటిషనర్ బాకీలు చెల్లించలేని పరిస్థితులలో ఉండి సదరు పిటిషన్ దాఖలు చేసినందున సదరు ఇన్సాల్వెన్సీ పిటిషన్ లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున చివరి సారిగా ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు పంపమని శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున ది. 10-01-2025 న ఉదయం 10:30ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడలమీకు పరోక్షంగా తీర్పు చెప్పబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

వాయిదా ది.10-01-2025

SGSP NAGESWARARAO, Advocate, NARASARAOPET.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్::వినుకొండ

OS.No.248/2022 in EP 10/2023

Between:

అడ్డగిరి సుబ్బారావు. ...వాది

And

పద్మనాభుని ఆదినారాయణ. తండ్రి చిన్న గాలెయ్య, రెసిడెన్సీ, శానంపూడి గ్రామం, చావలీకపురం మండలం, ప్రస్తుత నివాసము తోట సెంటర్ శ్రీనివాస థియేటర్ దగ్గర నరసరావుపేట ...ప్రతివాది

నోటీస్

పై నెంబర్ దావా లో శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయునది మీకు గతంలో పై దావా లో సమన్లు(నోటీస్) కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపినను మీరు తీసుకొని ఉండలేదు కావున శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం మీరు ది.14-10-2025న పై కోర్టు నందు ఉదయం 10-30కు స్వయంగా గాని ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై సమాధానము తెలియపరచు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి చర్య శ్రీకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేయగలరు.

వాయిదా తేదీ:14-01-2025

వినుకొండ,

తేది:02-12-2024

కె.భాను తేజ, వాది తరపు న్యాయవాది, కొత్తపేట, వినుకొండ-522647, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్:9440357268.

నోటీసు

మహారాజ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్జడ్జి వారి కోర్టులో

ఎ.ఎస్. నెం. 229/2024

బిట్వీన్ :

నల్లగొర్ల శివపార్వతి .... అప్పిలెంట్

ఎదిరి

నల్లగొర్ల శ్రీనివాసరావు వగైరాలు ... రెస్పాండెంట్స్

టు,

ఆర్1 : నల్లగొర్ల శ్రీనివాసరావు, తండ్రి : లేటు రంగారావు, డోర్ నెం. 1-31-28, యడ్లపాటి వారి వీధి, నాజరుపేట, తెనాలి. గుంటూరుజిల్లా.

పై నెంబరు అప్పీలులో 1వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 29-1-2025వ తేదీక వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు అప్పీలును మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 29-1-2025

శ్రీ జంధ్యాల శివగణేష్, అప్పిలెంట్ తరపు అడ్వకేట్, తెనాలి. సెల్ : 7893096457.

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL CIVIL JUDGE: SENIOR DIVISION; NARASARAOPET DEBTOR IP NO.53 OF 2024

BET:

Poluri Peda Veeraiah son of Seshaiah, Hindu, aged 67 years, no avocation, residing at Door No.2-468, Brahmanapalli village, Vinukonda Mandal ..... Petitioner

and

1) Mandaganti China Chenchaiah @ Nagoor, son of Chenchaiah Hindu, aged 65 years, Finance Business, residing at Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

2) Mandaganti China Chenchaiah son of China Chenchaiah (Nagoor) Hindu, aged about 35 years, Finance Business, residing at Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District,.

3) Bommaneni Venkata Lakshmamma w/o Venkata Subbaiah, hindu, aged 52 years, cultivation, residing at Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

4) Bommineni Lakshmi w/o venkateswarlu, Hindu, House wife, aged about 30 years, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

5) Dontha Rangamma wife of Rangaiah, Hindu, aged 60 years, cultivation, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

6) Gadde Subbaratnam s/o Nagaiah, Hindu, aged 65 years, cultivation, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

7) Gadde Sanjeevamma w/o Subbarao, Hindu, House wife, aged about 55 years, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

8) Gadde Pullaiah son of Subbarao, Hindu, aged about 38 years, cultivation, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

9) Sankula Kasirao, s/o Bala Kotaiah, Hindu, aged 48 years, cultivation, r/o PR colony, Giddaluru town, Mandal, Prakasam District.

10) Gajula Khadaramma w/o Nagaiah, Hindu, aged 58 years, House wife, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

11) Devireddy Venkateswarlu s/o Venkataiah, Hindu, aged 53 years, cultivation, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

12) Gadde Bhulakshmamma w/o Prasad, Hindu, aged 53 years, cultivation, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

13) Kummari Srinu (Pamuleti) w/o Venkataiah, Hindu, aged 40 years, cultivation, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

14) Sripathi Chinna Pullaiah son of Rosaiah, Hindu, aged 55 years, cultivation, r/o Mundlapadu village, Giddaluru Mandal, Prakasam District.

15) Vadakatta Chandra Kalavathi, wife of Yogeswara Rao, Hindu, aged 53 years, r/o Koppuvari street, Giddaluru town, Prakasam District.

16) Pattan Share Khan, s/o Hussain, Muslim, finance business, aged 43 years, r/o Door No.31-645, Ankammapeta, Enugupalem road, Vinukonda town, Palnadu Dt.

17) Kambham Subrahmanyam s/o Venkateswarlu, Hindu, aged 41 years, finance business, r/o Door No.5-130, Veerapaneni Nagar, Vittamrajupalle village and Post, Vinukonda Mandal, Palnadu District.

18) Tanguturi Prakash s/o Venkateswarlu, Hindu, aged 45 years, Business, Door No.5-130, Veerapaneni Nagar, Vittamrajupalle village and Post, Vinukonda Mandal, Palnadu District.

..... Respondents

పై నంబరు పిటిషన్ను పిటిషనర్ 1 నుండి 18 రెస్పాండెంట్ల పై దాఖలు చేసియున్నారు. ఈ రెస్పాండెంట్లు కాకుండా ఇంకెవరికైనా ఈ పిటిషన్ అప్పులు ఉన్నచో వారు ది.06-01-2025న ఉదయం 10.30 నిముషములకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు.

కోర్టువారి అనుమతితో.

వాయిదా తేదీ :06-01-2025

ఇట్లు ఎం.హరీష్ కుమార్, అడ్వకేట్, నరసరావుపేట సెల్ : 9000727483

నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు

ప్రజాశక్తి - వినుకొండ

గుర్తు తెలియని నెంబర్ల నుండి ఓపెన్ చేయవద్దని, కొంత డబ్బు పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బు వస్తుంది అని చెప్పే వారి మాటలు ప్రజలు నమ్మి అకౌంట్లో డబ్బులు వేయ వద్దని, మేము పోలీస్ స్టేషన్ నుండి లేక కోర్టు నుండి లేక సైబర్ పోలీసులమని ఫోన్ చేసి డబ్బులు వేయమంటే వెంటనే దగ్గర్లోని పోలీస్ స్టేషన్, లేదా సైబర్ క్రైమ్ కాల్ సెంటర్కి ఫోన్ చేసి తెలియపరచాలని నరసరావుపేట డిఎస్పి కె నాగేశ్వరరావు తెలిపారు. పల్నాడు జిల్లాలో ఎస్పీ కె శ్రీనివాసరావు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మీతో- మేము కార్యక్రమంలో భాగంగా శనివారం బొల్లాపల్లిలో వర్టికల్ టీవీ గురించి డి.ఎస్.పి ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పెరిగాయని, ప్రజలు అప్రమత్తమై మీ మొబైల్ ఫోన్ నెంబర్ కు ఓటిపి షేర్ లింకులు వచ్చిన ఓపెన్ చేయవద్దు అని తెలిపారు. డ్రగ్స్ గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు వాడవద్దని, అలా వాడిన వారి జీవితాలు నాశన మవుతాయని వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించమని, హెల్మెట్లు వాడమని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే, హెల్మెట్ లేకుండా వెళ్లడం వలన ఏ విధంగా యాక్సిడెంట్ అయి ప్రాణాలు పోగొట్టు కుంటున్నారో వారి కుటుంబాల పరిస్థితులు ఎలా ఉన్నాయో వీడియోల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకో కూడదని, అలా చేసుకున్న వారి పిల్లలు మరియు బంధువులు ఎలా బాధపడు తున్నారో వైనాలను వీడియోల ద్వారా చూపించారు. మండలంలో ఎవరు అల్లర్లు చేయ కుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా సామరస్యంతో కలిసిమెలిసి ప్రజల ఉండాలని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన తీసుకుంటామని తెలిపారు. అనంతరం బండ్లమట్టి పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి కె నాగేశ్వరరావు స్టేషన్ క్రైమ్ రికార్డ్స్ ను, షిరిడి ఫైల్స్ ను తనిఖీ చేశారు.

ఎ.ముప్పాళ్లలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-ఈపూరు : మండలంలోని ఎ.ముప్పాళ్లలో 33వ రైతు మిత్ర జాతీయస్థాయి కబడ్డీ పోటీలు జనవరి 12 నుండి 17 వరకు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తల్లపనేని రామారావు శనివారం తెలిపారు. రూ.తొమ్మిది లక్షల విలువైన బహుమతులను విజేతలకు ప్రకటించారు. ప్రథమ రూ.3లక్షలు, ద్వితీయ రూ.2లక్షలు, తృతీయ బహుమతి లక్ష, నాలుగవ బహుమతి రూ .70 వేలు, ఐదవ బహుమతి రూ .50 వేలు ఆరవ బహుమతి రూ .40 వేలు ఏడవ బహుమతి రూ .30 వేలు,ఎనిమిదవ బహుమతి రూ.20 వేలని విజేతలకు అందజేయనున్నారు. డే అండ్ నైట్ జరిగే ఓపెన్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR OS No: 1861/ 2022

Between:

State Bank Of India, RACPC,Guntur,Rep.by it Chief Manager ....Plaintiff

And

Shaik Rizwan ..... Defendant

To.

Shaik Rizwan,S/o. Khasim,R/o.# 17- 2-75, New Door No. 5-21-1865, 5th Line, Mudgum Nagar, Old Guntur, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుమని ది:08-01-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగానూ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:08-01-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్, వాది తరపు అడ్వకేట్, రవీంద్ర నగర్, గుంటూరు.

నేడు పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు

ప్రజాశక్తి-గుంటూరు

'కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలేజ్ - గుంటూరు', 'కృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ ప్రోగ్రెసివ్ అసోసియేషన్(కెఇపిఎ)తెనాలి' వారి సంయుక్త ఆధ్వర్యంలో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 341 మంది పేద విద్యార్థులకు నేడు పదహారు లక్షల రూపాయలు ఉపకార వేతనాలుగా పంపిణీ చేయనున్నట్లు తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమం తెనాలిలోని రామకృష్ణ కవికళాక్షేత్రంలో మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని, తులసి గ్రూప్ ఛైర్మన్ తులసి రామచంద్రప్రభు హాజరై స్కాలర్షిప్లను అందచేస్తారన్నారు. ఇందులో మూడు లక్షల రూపాయలు తులసిసీడ్స్ వారు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండ్ అండర్ ప్రివిలెజ్డ్ ద్వారా 60 మంది ప్రతిభ గల పేద విద్యార్థులకు అంది స్తున్నారు.

బి.టెక్ గ్రేడ్ షీట్స్ పోయినవి

మక్కెన సాంబశివరావు తండ్రి మక్కెన సుబ్బారావు, వయస్సు 23 సం॥లు, గుండ్లపల్లి గ్రామం, నకరికల్లు మండలం, పల్నాడుజిల్లా. వాస్తవ్యుడైన నేను నరసరావు పేట ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్నాను. ది. 09-12-2024న కన్సల్టెన్సీ పనిమీద హాల్ టిక్కెట్ నెం. **20471A0326** గల నా బి.టెక్ 1-1, 2-1 గ్రేడ్ షీట్స్ను తీసుకొని గుండ్లపల్లి బస్సెల్టర్కు రాగా అక్కడ పోయినవి. ఎంత వెతికినను కనపడలేదు. ఎవరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన నెంబర్కు సంప్రదించగలరు.

మక్కెన సాంబశివరావు సెల్ నెం : 9398643137

పురపాలక సంఘ కార్యాలయము, సత్తెనపల్లి

ఆర్.ఓ.సి.నెం.113/2021/ఎ తేది. 28-12-2024

టెండర్ కమ్ బహిరంగ వేలము నోటీసు

సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలో గల. మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపురూములు నిర్ణయించిన నెలసరి అద్దె పై బహిరంగ వేలమును ది.06-01-2025న సోమవారం ఉదయం 11.00 గంటలకు మునిసిపల్ కార్యాలయము నందు మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన అధికారి వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.(1) N.T.R. మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెంబర్లు:- 3,10,11,12,13,14,18,19,20,21, 22,25,27,28,29,33,34,36,37 మరియు 39 (2) శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కాంప్లెక్స్ నందలి షాపు నెంబర్లు:- 7,8,10,16 మరియు First Floor, Second Floor Open Hall (3) శ్రీ వై.వి.రెడ్డి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం:- 8 లను బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు బహిరంగ వేలమునకు సంబంధించిన పూర్తి వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో రెవిన్యూ విభాగము నందు అడిగి తెలుసుకొనవచ్చును

సం/- కొలిమి షమ్మి, కమీషనరు సత్తెనపల్లి పురపాలక సంఘం

హోంగార్డు, కానిస్టేబుల్ ఘర్షణ

హోంగార్డు సస్పెండ్ - కానిస్టేబుల్పై విచారణ

హోంగార్డు ను లాఠీతో కొడుతున్న కానిస్టేబుల్

ప్రజాశక్తి- మాచర్ల

గత బుధవారం రాత్రి డ్యూటీలో ఉన్న హోంగార్డుపై విధి నిర్వహణలోనే ఉన్న ఏపీఎస్పీ కానిస్టేబుల్ మల్లికార్జున రావు లాఠీతో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. దానిపై డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ జరుగుతున్నట్లు పట్టణ సీఐ పి.ప్రభాకర్రావు తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాసరావును సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అతనిపై విచారణ కూడా జరుగుతున్నట్లు చెప్పారు. ఏపీఎస్పీ కానిస్టేబుల్ మల్లికార్జునరావు పై చర్యలు తీసుకునేందుకు వారికి అధికారాలు లేకపోవడంతో ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. కర్నూలుకు చెందిన ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్ డి.ఎస్.పి, ఆర్ఐలు వచ్చారని అతనిపై విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో ఒకరిపై ఒకరు మాట్లాడుకోవడం వల్లనే ఘర్షణ జరిగినట్లు పట్టణ సిఐ ప్రభాకర్ తెలిపారు.

గొలుసు చోరీ నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-ఈపూరు : ఈపూరు గ్రామంలో వృద్ధురాలి మెడలో బంగారం గొలుసు చోరీ చేసిన నిందితుడు ఇర్రి సాయిరాంను ఎ ముప్పాళ్ళ రోడ్డులోని బోటిమీద శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి గుడి సమీపంలో శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 24వ తేదీన గ్రామానికి చెందిన గుంటకల పేరమ్మ ఇంటిలో కేబుల్ ప్రసారాల మరమ్మతుల నిమిత్తం ఇంటికి వచ్చిన ఇర్రి సాయిరాం కేబుల్ ప్రసారాలను పునరుద్ధరించిన అనంతరం వృద్ధురాలి మెడలోని బంగారపు గొలుసు (సుమారు 23 గ్రాములు) కాజేసేందుకు ఆమె గొంతుపై చేయి వేసి బలంగా మంచం పై నెట్టి గొలుసు లాక్కొని అక్కడి నుండి ఉడాయించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఇర్రి సాయిరాంను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా నరసరావుపేట ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి 14 రోజులు రిమాండ్ విధించారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : డిఎస్పి

ప్రజాశక్తి - మంగళగిరి

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మంగళగిరి నార్త్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ, పట్టణ సిఐ వినోద్ కుమార్, వాహనదారులను కోరారు. మంగళగిరి పట్టణంలోని గౌతమ బుద్ధా రోడ్డు ఆర్ అండ్ బి బంగ్లా, మంగళగిరి పాత బస్టాండ్ వద్ద శనివారం రాత్రి వాహనదారులను ఆపి హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం కల్పించారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తలకు బలమైన గాయం తగలకుండా కాపాడుతుందని ఆయన వాహనదారులకు తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని త్రిబుల్ రైడింగ్ చేయరాదని వారు వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం మున్సిపల్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - మాచర్ల : మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలపు వేతనాలను ఇవ్వాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి బి.మహేష్ డిమాండ్ చేశారు. సమ్మెనాటి హామీల అమలు కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు శనివారం చేపట్టిన సమ్మెకు మద్దతుగా మహేష్ మాట్లాడుతూ పండుగలకు ఇస్తామన్న బోనస్ రూ.వెయ్యి ఇవ్వాలని, కోవిడ్ సమయంలో పనిచేసిన తాత్కాలిక కార్మికులకు 10 నెలల వేతనాల బకాయిలను వెంటనే ఇవ్వాలని కోరారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన కార్మికులను ఆన్యాయంగా తొలగించారని, వారిని వెంటనే పనుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఇన్‌ఛార్జి కమిషనర్‌కు అందజేశారు. యూనియన్ నాయకులు రమణ, మరియమ్మ, భూలక్ష్మి, వెంకటేశ్వర్లు, దావీదు పాల్గొన్నారు.

ఫ్లోర్ బాల్ రాష్ట్ర జట్టుకు కె-రిడ్జ్ విద్యార్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఫ్లోర్ బాల్ రాష్ట్ర జట్టుకు నరసరావుపేటలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ బర్నబాస్ శనివారం తెలిపారు. తమ పాఠశాలకు చెందిన చెందిన నాగభాను ప్రసాద్, ఉపగణ చౌదరి అండర్12 జట్టుకు, జస్వంత్, జి.వైష్ణవి అండర్-17 జట్టుకు ఎంపికయ్యారన్నారు. నాలుగు రోజులపాటు జరగనున్న జాతీయస్థాయి మహిళా పోటీలకు తమ పాఠశాల అతిథ్యం ఇవ్వనుందని, ఈటీమ్ కోచ్‌గా ప్రజోజోన్ వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇక్కడ ఎంపికయ్యే జాతీయ జట్టు త్వరలో సింగపూర్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఫ్లోర్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల నిర్వహణకు తమ పూర్తి సహకారం ఉంటుందని స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఫ్లోర్‌బాల్ సెక్రటరీ కెజె.జోసెఫ్, జాయింట్ సెక్రటరీ పి.సురేంద్ర, పల్నాడు జిల్లా ఫ్లోర్‌బాల్ సెక్రటరీ, కే-రిడ్జ్ స్కూల్ పీడీ ఎం.కిషోర్‌బాబు క్యాంపస్ ఇన్‌ఛార్జి కె.బాపూజీ, అకాడమిక్ కో-ఆర్డినేటర్ పి.హేమంత్ పాల్గొన్నారు.

కాలేజీ భూమిని కాపాడాలని వినతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ భూమిని పరిరక్షించాలని కోరుతూ సిపిఎం, సిపిఐ, ఇతర వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ జి.మధుబాబుకు విన్నవించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1982లో పిడుగురాళ్ల జూనియర్ కాలేజీ నిర్మాణం కోసం 9.54 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని, ఆ భూమిలో కొంతభాగాన్ని కోర్టుకు, మరి కొంత భాగాన్ని క్రీడా వికాసానికి, ప్రభుత్వ ఆఫీసులకు కేటాయించగా మిగిలిన భూమి నిరుపయోగంగా ఉందంటూ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం కాలేజీకి 3.51 ఎకరాలే మిగిలిందని, ఈ భూమిలోనూ కొద్ది నెలలుగా గంధం హరికృష్ణ, జొన్నలగడ్డ శ్రీనివాసరావు మెటల్ రోడ్డు వేశారని, అయినా వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని వివరించారు. డిగ్రీ కాలేజీ, హాస్టల్ నిర్మాణానికి ఐదెకరాలు అవసరమని, అక్రమార్కులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం నాయకులు టి.శ్రీనివాసరావు సిపిఐ నాయకులు, జె.కృష్ణ నాయక్, ముక్కంటి, సైదా, హుస్సేన్‌వలి, డి.ఎలమంద, నాగేశ్వరరావు, సుజాత పాల్గొన్నారు.

పిల్లల పండుగలో బాలల ప్రతిభ

సంప్రదాయ దుస్తుల్లో వడివడిగా అడుగులేసుకుంటూ చిన్నారులు తరలివస్తుండగా.. విచిత్ర వేషధారణతో విద్యార్థులు అలరిస్తుండగా.. చురుకైన సమాధానాలతో బాలల మేధస్సు వికసిస్తుం డగా పల్నాడు బాలోత్సవం నిజంగా పండగను తలపించింది. లయబద్ధంగా చేస్తున్న శాస్త్రీయ నృత్యం.. వినసొంపుగా మోగుతున్న కోలాటం కర్రలు.. ఔరా అనిపించే బొమ్మలు.. సెభాష్ అనిపిం చేలా రచనలు.. వెరీగుడ్ అనిపించేలా ప్రశ్నలకు సమాధానాలు వెరసి వేలాది మంది విద్యార్థుల నైపు ణ్యం ఒక్కచోట కలబోయగా అభినందించడం ఉపాధ్యాయుల వంతైతే.. మురిసిపోవడం తల్లిదండ్రుల వంతైంది.. మొత్తంగా ఉత్సాహ పూరిత వాతావరణంలో మొదలైన పల్నాడు బాలోత్సవం పిల్లల్లోని ప్రతిభను మరో మెట్టుకు తీసుకెళ్లినట్లయింది. నరసరావుపేటలోని పాలడుగు నాగయ్య చౌదరి కొత్త రఘురామయ్య కళాశాల ప్రాంగణం బాలకళను సంతరించుకుంది. ఆదివారమూ ఈ సంబరం కొనసాగనుంది.

(ప్రజాశక్తి - పల్నాడు జిల్లా)

ప్రభుత్వమే లాక్కున్న భూములపై చర్యలేమిటి?

- పరిహారంలోనూ బాధిత ఎస్సీ, ఎస్టీ రైతులకు అన్యాయం
- ఇప్పటికైనా న్యాయం చేయాలని రెవెన్యూ సదస్సులో వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

దళితుల సాగు భూములను తీసుకుంటే తోలు తీస్తామంటూ సిఎం చంద్రబాబు అంటున్నారని, మరి యడవల్లిలోని ఎస్సీ, ఎస్టీలకు సొందిన 416.5 ఎకరాలను ప్రభుత్వమే లాక్కుందని, దీనిపై ఏం చర్య తీసుకుంటారని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ ప్రశ్నించారు. మండలంలోని యడవల్లిలో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఈ సమస్యపై స్థానిక బాధిత రైతులతోపాటు కలిసి తహశీల్దార్ ఎస్‌కె మహ్మద్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సాగు భూములను కోల్పోయిన బాధితులు రైతులు సరైన పరిహారం కోసం అధికారులు చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, ఒకప్పటి రైతులు ఇప్పుడు కూలీలుగా మారి ఆర్థికంగా అవస్థలు పడుతున్నారని చెప్పారు. సొసైటీని సైతం రద్దు చేశారని, ఆ భూములకు నీరందించే ఎత్తిపోతల పథకానికి విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారని, భూముల్లోకి రైతులు వెళితే కేసులు పెడతామంటూ బెదిరించారని, గ్రామంలో పోలీస్‌పికెట్ సైతం పెట్టారని వివరించారు. వ్యవసాయ కార్మిక సంఘం సభ పెట్టుకోవడానికీ పోలీసులు అనుమతించలేదని అన్నారు. ఇదే గ్రామంలో దళితుల వద్ద, గిరిజనుల వద్ద ఇతరులు లాక్కున్న భూములకు పరిహారంగా ప్రభుత్వం ఎకరాకు రూ.8.33 లక్షలిచ్చిందని, ఇళ్ల స్థలాలు కోసం తీసుకున్న భూములకు ఎకరాకు రూ.25 లక్షలిచ్చిందని, సొసైటీ భూముల రైతులకు మాత్రం సరైన పరిహారం దక్కలేదని తెలిపారు. తక్కువ పరిహారంపై నిరక్షరాస్యులైన వారితో బలవంతంగా సంతకాలు చేయించారని, రూ.25 లక్షల పరిహారం చెక్కులను సైతం పెత్తందార్లు లాక్కుని సొమ్ము చేసుకున్నారని, హక్కుదార్లకు రూ.10 లక్షలే ఇచ్చారని తెలిపారు. పరిహారంలో వ్యత్యాసంపై చర్యలు తీసుకోవాలని, అందరికీ భూసేకరణ చట్టం-2013 ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రం ఇచ్చినవారిలో బాధిత రైతులు టి.వెంకటరావు, వి.శాంసన్, టి.వెంకాయమ్మ, టి.మరియమ్మ, టి.కృపారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.లూథర్, టి.పెద్దిరాజు ఉన్నారు.

ఇదిలా ఉండగా రెవెన్యూ సదస్సును ఉద్దేశించి తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలని, తమ పరిధిలోని పరిష్కరిస్తామని, మిగతావాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. బ్రిటీష్ పాలనలో జరిగిన భూమి కొలతలు ప్రస్తుతం అవకతవకలుగా ఉన్నాయని వాటిని సరిచేసేందుకు రీసర్వే వాటిని సరిచేస్తామని అన్నారు. సభలు 31న రాజాపేట, జనవరి 2న పోతవరం, 4న బొప్పూడి, 7న మురికిపూడి, 8న తాతపూడి గ్రామాల్లో ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామంలోనే ఉంటామని, సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జె.మధన్మోహన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బాధితులు, నాయకులు

క్షతగాత్రులకు రూ.30 వేల వరకూ నగదు రహిత వైద్యసేవలు : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ రహదారులపై ప్రమాదాల్లో గాయపడిన వారికి గోల్డెన్ అవర్‌లోనే సమీప ప్రైవేట్ ఆసుపత్రిలోనూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకం ద్వారా రూ.30వేల వరకు నగదు రహిత వైద్యసేవలు తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు 1033 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే జాతీయ రహదారుల అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయ చర్యలు చేపడతారని వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన ముఖ్య కూడళ్ళ వద్ద పూర్తిస్థాయిలో ట్రాఫిక్ సిగ్నల్స్, బారికేడ్‌లు, వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, జీబ్రా మార్కింగ్‌లు, సైన్‌బోర్డుల ఏర్పాటుకు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్, మున్సిపాల్టీ రహదారులపై గుంతలను తక్షణమే పూడ్చుటంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాదారులకు ఇబ్బందులు లేకుండా వ్యర్ధాలు తరలించే వాహనాలపై పూర్తి స్థాయిలో పట్టాలతో కవర్ చేయాలన్నారు. జాతీయ రహదారుల పక్కన వ్యర్ధాలు డంపింగ్ చేయకుండా స్థానిక సంస్థల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మోటారు సైకిళ్ళు, ఆటోలు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుమీదే ప్రయాణించేలా రవాణా, పోలీస్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. నగరంలోని వ్యాణిజ్య భవనాల వద్ద వినియోగదారుల వాహనాలు పార్కింగ్ నిర్దేశించిన సెల్లార్ లోనే నిలుపుదల చేసేలా మున్సిపల్, ట్రాఫిక్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి విధులు నిర్వహిస్తే సంబంధిత వాహన యజమానిపై చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయరహదారిపై వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లోను, బ్లాక్ స్పాట్ ప్రాంతాలు వద్ద, పెదకాకాని వద్ద అప్రోచ్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు.

హెడ్‌పోస్ట్ మాస్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బుక్ రీడర్స్ క్లబ్ ప్రతినిధులు

రిజిస్టర్డ్ బుక్‌పోస్ట్ సేవను పునరుద్ధరించాలి

హెడ్ పోస్ట్‌మాస్టర్‌కు బుక్‌రీడర్స్ క్లబ్ సభ్యుల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

తపాలా శాఖలో డిసెంబర్ 18 వరకు అందుబాటులో ఉన్న సబ్సిడీతో కూడిన రిజిస్టర్డ్ బుక్ పోస్ట్ సేవను పునరుద్ధరించాలని గుంటూరు బుక్ రీడర్స్ క్లబ్ తరఫున అరండల్‌పేటలోని హెడ్ పోస్ట్‌మాస్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కాపు శ్రీనివాస్ మాట్లాడుతు ఈ సేవ చాలాకాలంగా పాఠకులు, రచయితలు, ప్రచురణ కర్తలకు ఒక వరంలా ఉందని, తద్వారా వారు సరసమైన ధరలకు ముద్రించిన మెటీరియల్‌లను వ్యాప్తి చేయటానికి వీలు కలుగుతుందన్నారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ(హెచ్) ప్రకారం, జ్ఞానాన్ని ప్రాథమిక విధిగా కొనసాగించాలని పౌరులను ప్రోత్సహిస్తూ, భారతదేశంలోని ప్రజలలో పఠన సంస్కృతిని పెంపొందించే ప్రశంసనీయ లక్ష్యంతో ప్రవేశపెట్టబడి ందన్నారు. ఈ సేవను నిలిపి వేయటం వల్ల అనవసరమైన భారం పడుతోందన్నారు. ఇప్పటికే సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రచురణ పరిశ్రమకు గణనీయమైన ముప్పు ఏర్పడుతుంది. అంతేకాకుండా, రచయితలు, చిన్న, స్వతంత్ర ప్రచురణ కర్తలు అసమానంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. పుస్తకాల ధరలు పెరుగుతాయని, సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాలు భరించే పరిస్థితి ఉండదన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, విద్యావేత్తల కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుందని, అంతిమంగా, ఇటువంటి అడ్డంకులు భారతదేశాన్ని, రాజ్యాంగం ద్వారా జ్ఞాన సమాజంగా మార్చడానికి మా సమిష్టి ప్రయత్నాన్ని బలహీనపరు స్తాయని వివరించారు. కావున సబ్సిడీతో కూడిన రిజిస్టర్డ్ బుక్‌పోస్ట్ సేవను వీలైనంత త్వరితగతిన పునరుద్ధరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పిడికిటి వెంకట మల్లిఖార్జునరావు, ఎం.ఎ.చిష్టీ, కొండా శివరామిరెడ్డి, టి.ఆర్.రమేష్, బైరగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పార్క్‌లో పర్యటిస్తున్న కమిషనర్, అధికారులు

మానస సరోవరం అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

మానససరోవరం పార్క్‌లో జంగిల్‌ను వెంటనే క్లియర్ చేసి, ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ నందివెలుగు రోడ్డులో జాతీయ రహదారికి చేరువగా ఉన్న గుంటూరు నగరపాలక సంస్థ మానససరోవరం పార్క్‌ని పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పార్క్ మొత్తం పరిశీలించి, పార్క్ విస్తీర్ణం, బౌండరీలు, భవనాలు, మరుగుదొడ్లు, కాల్వపై వంతెనలు, బోటింగ్ పాయింట్‌ల ప్రస్తుత స్థితిపై నివేదిక ఇవ్వాలని ఈఈని ఆదేశించారు. పార్క్‌ని సర్వేచేసి, బౌండరీలు ఫిక్స్ చేయాలని సర్వేయర్ ఆదేశించారు. గుంటూరు నగరంతోపాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదాన్ని అందించటంలో మానస సరోవరం ఎంతో కీలకమని, అయితే ప్రస్తుతం ప్రస్తుతం పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులకు ఆవాసంగా ఉందన్నారు. పార్క్‌ని అభివద్ధి చేస్తే ప్రజలకు ఉత్తమ ఆహ్లాద కేంద్రంగా నిలుస్తుందన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో అభివద్ధి చేయడానికి, సర్వే అనంతరం కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయడానికి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఎస్ఈ ని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, ఏడిహెచ్ శ్రీనివాస్, ఏఎంహెచ్ఓ రాంబాబు పాల్గొన్నారు.

జిఎంసిలో మన్మోహన్‌సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

భారత దేశ మాజీ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా భారత దేశ ఆర్థిక వద్ధికి విశేష కృషి చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు కోరారు. శనివారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు అధ్యక్షతన డాక్టర్ మన్మోహన్‌సింగ్ సంతాప సభ నిర్వహించారు. సభలో మేయర్ కావటి శివనాగ మనోహర నాయుడు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ చిన్న వయసులో రాజకీయాలకు సంబంధం లేకుండా ఆర్థిక మంత్రి బాధ్యతలను నాటి ప్రధాని పి.వి నరసింహారావు అప్పగించడమే మన్మోహన్‌సింగ్ ప్రతిభాపాటవాలకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సి.హెచ్ శ్రీనివాస్, యస్.ఈ నాగామల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సాగర్ డ్యాం వద్ద హైడ్రామా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సాగర్ జలాశయం వద్ద శనివారం హైడ్రామా చోటుచేసుకుంది. 2023 డిసెంబరు ఒకటో తేదీ నుంచి డ్యాం భద్రత బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. అయితే శనివారం ఆకస్మికంగా తెలంగాణ వైపు ఉన్న కేంద్ర బలగాలు తాము ఉపసంహరించి వెళ్లిపోతున్నామని వెళ్లిపోయారు. తరువాత ఎస్‌పిఎఫ్ సిబ్బందికి భద్రతా బాధ్యతలు అప్పగించారు. అయితే ఆంధ్రా వైపు ఉన్న కేంద్ర బలగాలు తమకు ఎటువంటి ఉత్తర్వులు లేవని తాము కొనసాగుతామని, మీకేమైనా ఉత్తర్వులు ఉంటే చూపండి అంటూ తెలంగాణ అధికారులను ప్రశ్నించారు. ఇందుకు లిఖిత పూర్వకమైన ఉత్తర్వులు చూపలేదు. దీంతో ఆంధ్రా వైపు ఉన్న కేంద్ర బలగాలు బందోబస్తులో కొనసాగారు. సాయంత్రం తరువాత తెలంగాణ వైపుకూడా కేంద్ర బలగాలు తిరిగి వచ్చేశాయి. 2023 డిసెంబరులో ఎన్నికల పోలింగ్ రోజున ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఏర్పడగా అప్పటి నుంచి సాగర్ డ్యాం బాధ్యతలను కేంద్రం తీసుకుంది.

జిజిహెచ్‌లో ఎంబిఎ విద్యార్థుల సేవ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానిక హిందూ కళాశాలకు చెందిన ఎంబిఎ విద్యార్థులు 16 మందిని ఎంపిక చేసినట్టు సూపరింటెండెంట్ రమణ యశస్వి తెలిపారు. ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ చేస్తున్న 16 మంది విద్యార్థులు ఈ టైం బ్యాంక్ అనే కార్యక్రమంలో వారి పేరు నమోదు చేసుకొని 90 గంటల పాటు వారి సేవలను ఈ ఆసుపత్రికి వివిధ విభాగాల్లో వాలంటరీగా ఇవ్వనున్నారని తెలిపారు. అదేవిధంగా ఇతర కాలేజీ నుంచి కూడాను వేర్వేరు విద్యార్థుల నుండి ఈ టైం బ్యాంకింగ్ లో వారి యొక్క సమయాన్ని రిజిస్టర్ చేసుకొని మరో ఏదైనా సందర్భంలో వారికి ఆసుపత్రి సేవలు కావలసినప్పుడు వారు ఇదే విధంగా వేరే విద్యార్థుల నుండి సేవలు పొందే వెసులుబాటు ఉంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా జారీ చేయనున్నామని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వాహనదారులు నిబంధ నలు పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ హెచ్చరించారు. గుంటూరులో పోలీస్ కళ్యాణమండపంలో శనివారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనల పట్ల నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఎస్‌పి సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఆటోల వల్ల ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఏదో ఒక ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకుండా రోడ్లపై వాహనాలు నిలపడమే ఇందుకు కారణం అన్నారు. సుమారు 20వేల ఆటోలు ఉన్న గుంటూరు నగరంలో ఆటో డ్రైవర్లు ట్రాఫిక్

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎస్‌పి సతీష్‌కుమార్

నియమ నిబంధనలు పాటించకపోవడం వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఆటో డ్రైవర్ల ముసుగులో కొంతమంది అసాంఘిక చర్యకు పాల్పడుతున్నారని, వీరి వల్ల అసోసియేషన్‌కు చెడ్డపేరు వస్తుందన్నారు. ఇటువంటి వారికి ఆటోలను అద్దెకిచ్చే సమయంలో ఆటో ఓనర్లు వారి యొక్క వివరాలను వారి యొక్క లైసెన్సును తప్పకుండా పరిశీలించ వలసిన అవసరం ఉందన్నారు. సాంకే తిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ సీటు వెనుక క్యూఆర్ తో ఆటోడ్రైవర్ వివరాలను పొందుపరి చిన అడ్రస్ కార్డు అంటిస్తా మన్నారు. ఆ క్యూర్ కోడ్ ను స్కాన్ చేసినట్లయితే ఆటో డ్రైవర్ కి సంబంధించిన చిరునామా, లైసెన్సు, ఆధార్ కార్డు నెంబరు, ఫోన్ నెంబరు మొదలగు వివరాలు తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి కె.సుప్రజ , ఈస్ట్ ట్రాఫిక్ సిఐ ఏ అశోక్ కుమార్ తెలిపారు. డిఎస్‌పి సుబ్బారావు, సిఐలు అశోక్ కుమార్, సింగయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ముత్యాలరావు

6 నుండి అంగన్‌వాడీల నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు : అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి జనవరి 6 నుండి 10వ తేదీ వరకూ జరిగే నిరసన కార్యక్రమాల్లో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు గుంటూరు నగర పశ్చిమ, తూర్పు కమిటీల ప్రధాన కార్యదర్శులు బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గుంటూరులో శనివారం జరిగిన అంగన్‌వాడీ సెక్టార్ సమావేశాల్లో వారు మాట్లాడారు. గతేడాది డిసెంబర్ 12 నుండి 42 రోజులపాటు అంగన్‌వాడీలు చేసిన సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం 2024 జులై నుండి జీతాలు పెంచుతామని, చనిపోయిన వర్కర్‌కు మట్టిఖర్చులకు రూ.20వేలు ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. అప్పటి ప్రతిపక్షం, నేటి అధికార పక్షమైన టిడిపి నాయకులు తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని సమ్మె శిబిరాల్లో హామీ ఇచ్చారన్నారు. కానీ అధికారం చేపట్టి ఏడు నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. తొలుత వెస్ట్ 5 సెక్టార్ నల్లకుంట సెంటర్ హెల్పర్ వి.రమణమ్మ అకాల మరణానికి అంగన్‌వాడీలు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ, నగర ప్రధాన కార్యదర్శి టి .రాధా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజాశక్తి -తాడికొండ

కృష్ణా, గుంటూరు పట్టాభద్రుల ఎన్నికల పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించుకోవడం మన అందరి కర్తవ్యం అని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. తాడికొండలోని సినిమా హాల్ వద్ద శనివారం లక్ష్మణరావు గెలుపు కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతీ పట్టభద్ర ఓటరుని కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా విజ్ఞప్తి చేయాలనీ అజయ్‌కుమార్ చెప్పారు. లక్ష్మణరావు శాసనమండలిలో ప్రజల సమస్యలపై పోరాడిన వ్యక్తి అని, పార్టీలకతీతంగా ఓటు వేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షకీలా బేగం మాటాడుతూ శాసనసభలో పాలక పక్షం ప్రతిపక్షం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ అసభ్య పదజాలంతో దూషించుకుంటున్న నేపథ్యంలో శాసనమండలిలో ప్రజా సమస్యలపై పోరాడేది పిడిఎఫ్ అభ్యర్థులేనని అన్నారు. లక్ష్మణరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్ర మంలో ప్రజాసంఘాల నాయకులు ఎడ్లపల్లి గాంధీ, యుటిఎఫ్ నాయకులు జమ్మి చెట్టు శ్రీనివాసరావు, ఇమ్మడి రామారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చింతలభాస్కరరావు కన్వీనర్‌గా కమిటీని ఎన్నుకున్నారు.

దుగ్గిరాలలో విద్యుత్ బిల్లుల దహనం

ప్రజాశక్తి - దుగ్గిరాల : ట్రూ అప్‌చార్జీలను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంచికలపూడ పోతురాజు చెట్టు సెంటర్ వద్ద విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచమని చెప్పి ఆరు నెలలు అవ్వక ముందే ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, మండల నాయకులు వై. స్టాలిన్ వై.బ్రహ్మేశ్వరావు అద్దంకి. పాములు,రాంబాబు శివాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్‌జేసీలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఏపీఆర్ జూనియర్ కళాశాలలో 1997-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించారు. సుమారు 25 ఏళ్ల క్రితం ఇక్కడ విద్యాభ్యాసం పూర్తి చేసిన 65 మంది పూర్వ విద్యార్థులు మరోసారి.. అదే కళాశాలలో ఒకే వేదికపై చేరుకున్నారు. ఆనాటి గురువులు ఎన్.రామలింగరాజు, రామదాస్, ఆనంద్ కుమార్, వీరబంధం, నాగరాజారావు, కృష్ణ ప్రసాద్, ప్రదీప్, సుధాకర్, వీరన్న, భిక్షమయ్య, కళాశాల ప్రిన్సిపాల్ సరోజిలను పూలదండలు, శాలువతో ఘనంగా సత్కరించారు.

అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి రహదారి పక్కన నిద్రిస్తున్న అభాగ్యులకు చలికి రక్షణగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ ఎస్సై చెన్నకేశవులు మాట్లాడుతూ.. గార్డ్స్ సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం పలు కూడళ్లలో నిద్రిస్తున్న సుమారు 40 మందికి దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్సై హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి -దాచేపల్లి

వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. సుమారు 700 మంది విద్యార్థులకు రూ.72 వేల విలువ చేసే పుస్తకాలను వారధి ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి.ఆనంద్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి మండల ఎంఈఓ 2 పినాకపాణి పాల్గొన్నారు. పదో తరగతి కామన్ పరీక్షలకు ఈ మెటీరియల్ బాగా ఉపయోగపడుతుందని చెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

లింగంగుంట్లలో ఉన్న జిల్లా ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఆసుపత్రిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు గుత్తా అంకమ్మ చౌదరి, వాసిరెడ్డి రవి ఉన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో

విద్యార్థినుల సత్తా

ప్రజాశక్తి - క్రోసూరు

జమ్మూకశ్మీర్‌లో ఇటీవల జరిగిన సబ్ జూనియర్ లెవల్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో క్రోసూరు సెయింట్ ఆన్స్ విద్యార్థులు తనూజ, చందన ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ మేరీ రజిత తెలిపారు. విజేతలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవినాయుడు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్‌బాల్ సీఈవో వెంకటేశ్వర్లు, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి నరసింహారెడ్డి అభినందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రజత పతకం, షీల్డ్‌తో పాటు.. రూ.1,25,000 నగదు బహుమతి దక్కినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

విశ్వవిద్యాలయ ఖోఖో పోటీలకు వాగ్దేవి విద్యార్థి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల ఖోఖో పోటీలు ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు గుంటూరులోని టీజేపీఎస్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న నరసరావుపేట వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థి షేక్ అల్మాస్ ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. తద్వారా సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. పోటీలు ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు త్రివేండ్రంలో జరగనున్నట్లు చెప్పారు. క్రీడాకారుడిని కళాశాల కార్యదర్శి, కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు తదితరులు అభినందించారు.

వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చాటిన హేమ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో మాచర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటింది. నరసరావుపేట మున్సిపల్ బాలుర పాఠశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థిని సరిపల్లి హేమ వినిత రెడ్డి ద్వితియ స్థానంలో నిలిచింది. శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా బహుమతి అందుకుంది. హేమను ప్రధానోపాధ్యాయులు షేక్ సకిన, గైడ్ టీచర్ అయిషా సుల్తానా, మండల విద్యాధికారి కాంతారావు, అల్లి సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

కలెక్టర్ అరుణ్‌బాబు చేతులమీదుగా బహుమతి అందుకుంటున్న హేమ

'వైసీపీ అప్రజాస్వామిక పార్టీ'

ప్రజాశక్తి- మాచర్ల

వైసీపీ.. ఆ పార్టీ నాయకులు అప్రజాస్వామిక వాదులని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు. ప్రజలు ఘోరంగా ఓడించినా పిన్నెల్లి బెదింపు దోరణి మానుకోలేదని టీడీపీ నియోజకవర్గ నాయకులు యెనుముల కేశవరెడ్డి దుయ్యబట్టారు. పట్టణంలోని నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిరసన కార్యక్రమానికి వచ్చి టీడీపీ నాయకులు, కార్యకర్తలను బెదిరించే విధంగా మాట్లాడారని.. ఇటువంటి పద్ధతిని మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతిపక్షాల నిరసన కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణచివేశారని గుర్తుచేశారు. గతంలో పిన్నెల్లి గూండాలు టీడీపీ ప్రచార కార్యక్రమంపై దాడులు చేసిన విషయం ఎవరూ మర్చిపోలేదన్నారు. సమావేశంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కోమెర దుర్గారావు, కజ్జ సైదయ్య, మద్దిగపు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దళిత, గిరిజన ఉద్యోగులపై దాడులు అమానుషం'

ప్రజాశక్తి - క్రోసూరు

దళిత, గిరిజన ఉద్యోగులపై దాడులకు పాల్పడటం అమానుషమని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గార్లపాటి దాసు, వట్టేపు మరియదాసు, సభావత్ రవినాయక్, బంక శ్రీనివాసరావు అన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎంపీడీవో జోహార్‌బాబును కులం పేరుతో దూషించి, దాడి చేసిన సుదర్శన్‌రెడ్డిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. అధికారులపై దాడులు చేయడం సుదర్శన్ రెడ్డికి కొత్త కాదని.. గతంలోనూ ఇలాంటి చర్యలకు పాల్పడ్డాడని తెలిపారు. తక్షణమే అతనిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న విజిలెన్స్ సభ్యులు

రైతు సమస్యల పరిష్కారమే ఎజెండా

ప్రజాశక్తి -క్రోసూరు : రైతులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు చక్కని వేదికని డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసరావు అన్నారు. శనివారం క్రోసూరు మండలంలోని హస్సనాబాద్, అనంతవరం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతు సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సులకు రూపకల్పన చేసిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎనిమిది అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సర్వేయర్ శ్రీధర్, పలు శాఖల అధికారులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

గ్రహణం మొర్రి బాధితులకు ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి- మాచర్ల : గ్రహణం మొర్రి బాధితులకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని ఆపరేషన్ స్మైల్ ప్రతినిధి శుభమ్ బిశ్వాస్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో శనివారం డెవలప్మెంట్ యాక్షన్ ఫర్ నీడ్ సంస్థ ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి బాధితులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆపరేషన్ స్మైల్ ప్రతినిధి శుభమ్ బిశ్వాస్, పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వైద్యులు త్రినాథ్, స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త వేణు పాల్గొన్నారు. అవసరమైన వారికి సిద్ధార్థ హాస్పిటల్‌లో జనవరి 10 నుంచి 19వతేదీ వరకు ఆపరేషన్ చేయిస్తామని వారు తెలిపారు.

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని రోటరీ క్లబ్ సీనియర్ రోటేరియన్, ప్రముఖ వైద్యులు డాక్టరు కె.రామకోటయ్య సూచించారు. స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలు కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ మంచి ఆరోగ్యం ఉంటేనే చదువుపై శ్రద్ధ వహించగలరని వివరించారు. హెచ్‌ఎం రామారావు, వైద్యులు, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు విద్యతోపాటు ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త ఆవిష్కరణలను చేపట్టాలని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ పిలుపునిచ్చారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలో ఉన్న తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ ఏడాది ఈసీఈ విద్యార్థులకు వారం రోజులుగా సాగుతున్న మైక్రోలింక్ వర్క్ షాప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా త్వరితగతిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చని చెప్పారు. ఈఈసీ విభాగాధిపతి జగదీష్, రిసోర్స్ పర్సన్ గోవిందరావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'శాంతిభద్రతలు లేకుంటే ఇక్కడ అడుగు పెట్టగలరా?'

ప్రజాశక్తి - వినుకొండ

అబద్ధాలు, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే బొల్లా బ్రహ్మనాయుడికి వాస్తవాలు కనిపించకపోవడంలో వింతేమీ లేదని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ వినుకొండ సీనియర్ నాయకుడు మక్కెన మల్లికార్జునరావు అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచింది.. భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, రౌడీయిజం చేసిందెవరో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. శనివారం వినుకొండలో మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వారు చెబుతున్నట్లు వినుకొండలో శాంతిభద్రతలు లేకుంటే బొల్లా వినుకొండ అడుగుపెట్టగలిగే వారా? నిరసన దీక్షలు చేసుకోగలిగేవారా? అని ప్రశ్నించారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రిలయన్స్ సంస్థల వ్యవస్థాపకులు ధీరుబాయ్ అంబానీ జయంతిని పురస్కరించుకొని నరసరావుపేటలోని రిలయన్స్ స్మార్ట్‌లో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ శరత్ బాబు, కోశాధికారి గంద్రకోట మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ-11 రహదారితో నష్టపోతాం..

➤ మంత్రి నారాయణకు ఎర్రబాలెం పరిశ్రమల యజమానులు వినతి

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్
రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఈ-11 రహదారి మార్గానికి తమ అభ్యంతరం ఏమీ లేదని.. ఇదే సమయంలో పరిశ్రమల యజమానులకు, అద్దెదారులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణకు మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఎర్రబాలెం పారిశ్రామిక వాడకు చెందిన పలువురు యజమానులు, అద్దెదారులు విన్నవించారు. శనివారం వారంతా మంత్రి నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ-11 రహదారి వల్ల తమ పరిశ్రమలను కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యర్రబాలెం ఇండస్ట్రియల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బహదూర్, కార్యదర్శి రామరాజు, షేక్ సలీమ్, రావెల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, ఆకుల అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు: మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని

మంత్రి నారాయణను కలిసిన పరిశ్రమల యజమానులు

ఎర్రబాలెం ఇండస్ట్రియల్ పార్క్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు తుళ్లూరులోని సీఆర్‌డీఏ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌డేలో అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ-11రోడ్ల నిర్మాణం వల్ల ఇండస్ట్రియల్ ఏరియాలో 15 చిన్నతరహా పరిశ్రమలు పోతాయని పేర్కొన్నారు. కోట్ల రూపాయలతో పరిశ్రమలు నెలకొల్పి 300 మందికి ఉపాధి కల్పిస్తున్నామని వివరించారు. పరిశ్రమలు లేకపోతే వారంతా ఉపాధి కోల్పోతారని, ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

30న జాబ్‌మేళా

ప్రజాశక్తి-మంగళగిరి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30న మంగళగిరి పట్టణంలోని గణపతినగర్‌లో ఉన్న వీజే డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆసక్తి గలవారు https:// tinyurl.com/job-mela-naipunyam లింక్ క్లిక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 88860 65546, 80745 97926 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-మంగళగిరి
మంగళగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎంఎంకే స్టేడియంలో మందడం హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యనిపుణులు డాక్టర్ రహీమ్ బాషా తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు చేపట్టే శిబిరంలో రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన వారికి కంటిపొరలు, శుక్లాల ఆపరేషన్లను ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు అండ ఎర్రజెండా

ప్రజాశక్తి - తాడికొండ
పేదలకు అండ ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామ సీపీఐ కార్యాలయంలో శనివారం పార్టీ వందేళ్ల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను తీర్చే విధంగా పార్టీలు ఉండాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పచ్చల సాంబశివరావు, గరికపాటి సాంబశివరావు, రామినేని రామారావు, గుర్రంకొండ సత్యానందం పాల్గొన్నారు.

ముగిసిన ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - తుళ్లూరు
మూడు రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులు శనివారంతో ముగిశాయి. క్యాంపుల్లో 220 ఆధార్ కార్డులకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శిల్ప తెలిపారు.

కార్మికులపై నిర్లక్ష్య ధోరణి తగదు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
సుమారు 30 ఏళ్లకుగాపైగా తమ న్యాయమైన సమస్యను పరిష్కరించాలని కోరుతున్న ఏసీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు కోరారు. ఎంటీఎంసీ పరిధి తాడేపల్లి పట్టణంలోని ఏసీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు శనివారం 26వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ.. కార్మికులకు రావాల్సిన నష్టపరిహారాన్ని యాజమాన్యం ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. కనీసం లాకౌట్ ప్రకటించే నాటికి మే నెలలో చేసిన పనికి వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమని తెలిపారు. కార్మికుల పట్ల ప్రభుత్వ అధికారులు, యాజమాన్యం కనికరం చూపకపోవడం

దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికే కంపెనీలో పనిచేసిన 160 మంది కార్మికులు వివిధ అనారోగ్య కారణాలతో చనిపోయారని.. వారి కుటుంబాలు దిక్కు తోచని స్థితిలో నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఈ దీక్షలో వై.రమాదేవి, శారమ్మ, దుర్గాభవాని, శివమ్మ, లక్ష్మి కూర్చొన్నారు. ఏఐఎఫ్‌టీయూ నాయకులు కె.ఆదినారాయణ, ఏసీసీ కార్మికుల పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్, ఆశీర్వాదం, కోటేశ్వరరావు, ఇస్మాయిల్, గురవయ్య, శారద, రమణ, అగ్గయ్య , పిచ్చయ్య మద్దతు పలికారు.

వైసీపీ విధానాలతోనే విద్యుత్ ఛార్జీల పెరుగుదల

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి
రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెరగడానికి వైసీపీ ప్రభుత్వ హయంలో తీసుకున్న లోపభూయిష్టమైన విధానాలే కారణమని టీడీపీ జిల్లా అధ్యక్షులు, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆరోపించారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా విద్యుత్ ఛార్జీలపై దుష్ప్రచారం సాగుతోందన్నారు. గత

ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైన విషయం అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజుల వ్యవధిలోనే విద్యుత్ కోతల్లేని రాష్ట్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. 2019 నుంచి 2024వరకు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి విద్యుత్ చార్జీలు 8సార్లు పెంచి పేదల నడ్డి విరిచాడన్నారు. గత వైసీపీ పాలనలో పెంచిన విద్యుత్ చార్జీల మీద వారే ధర్నాలకు దిగడం సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. వైసీపీ పెంచిన విద్యుత్ భారాన్ని నేటికీ ప్రజలు అనుభవిస్తూనే ఉన్నారని తెలిపారు. సమావేశంలో దాసరి రాజా, కంచర్ల శివరామయ్య, దామచర్ల శ్రీనివాసరావు, నాయుడు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పెదనందిపాడు
ఎస్ఎఫ్ఐ పెదనందిపాడు మండల నూతన కమిటీ ఎన్నిక స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించారు. 11 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఈశ్వర్, అభిలాష్, ఉపాధ్యక్షులుగా అభి, యశ్వంత్, సహాయ కార్యదర్శులు భాగ్యరాజు, శ్యామ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్, సభ్యులు భరత్ చంద్ పాల్గొన్నారు.

భూసమస్యలపై 31 అర్జీలు

ప్రజాశక్తి - పెదనందిపాడు
మండలంలోని అన్నపర్రు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. టీడీ షేక్ కరిముల్లా మాట్లాడుతూ.. వివిధ భూసమస్యలపై 31 అర్జీలు అందాయని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ సాహితీ మోహన్, కాకుమాను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.సరసిజాక్షి, దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాసరావు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై చర్చ

ప్రజాశక్తి-ఫిరంగిపురం
ఫిరంగిపురం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తాగునీరు, సీసీ రహదారులు, కాలువలు, ఆరోగ్యం, పారిశుధ్యం, గృహ నిర్మాణం తదితర అంశాలపై చర్చ సాగింది. కార్యక్రమంలో తహసీల్దారు జె. ప్రసాదరావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'చెత్త నుంచి సంపద సృష్టి వేగవంతం'

ప్రజాశక్తి - పెదనందిపాడు
చెత్త నుంచి సంపద సృష్టి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఈవోపీఆర్‌డీ బి.వరూధిని సూచించారు. శనివారం పెదనందిపాడు సచివాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్లను మళ్లీ నిర్వహించాలన్నారు. ఇళ్ల నుంచి తడిచెత్త, పొడిచెత్త విడిగా సేకరణ చేయాలన్నారు. తడిచెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారీని ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో పెదనందిపాడు పంచాయతీ కార్యదర్శి పి.శ్వేత , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీడీవోపై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి - తాడికొండ
అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అధికారి జవహర్‌బాబుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉద్యోగులు తెలిపారు. శనివారం తాడికొండ ఎంపీడీఓ కార్యాలయం వద్ద నల్ల రిబ్బన్లతో కార్యాలయ సిబ్బంది నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సమతా వాణి మాట్లాడుతూ ఉద్యోగులపై దాడి చేయడం హేయమైన చర్యన్నారు. నిందితులపై వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి తగు చర్యలకు హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ కౌన్సిల్‌లో 'దాసరి'

ప్రజాశక్తి-మంగళగిరి
ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కౌన్సిల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎర్రబాలెంనకు చెందిన దాసరి ప్రభుదాస్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు నియామక ఉత్తర్వులు శనివారం అందజేశారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంతోపాటు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందేలా కృషి చేయనున్నారు. కార్యక్రమంలో ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూసమస్యలపై వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లి తహసీల్దారు డి.సీతారామయ్య మాట్లాడుతూ గ్రామ పరిధిలో భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని చెప్పారు. సదస్సులో మొత్తం ఏడుగురు రైతులు అర్జీలను ఇచ్చినట్లు డిప్యూటీ తహసీల్దారు రిజ్వాన్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేదాంతరావు, టీడీపీ నాయకులు కాసరగడ్డ శ్రీనివాసరావు, మక్కపాటి నాని, జనసేన నాయకులు లాల్‌చంద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలి

ప్రజాశక్తి-పెదనందిపాడు
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా మహిళలు వ్యాపారస్తులుగా రాణించడానికి అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని పెదనందిపాడు ఏపీఎం ఎం.సుబ్బారావు సూచించారు. మండల సమాఖ్య కార్యాలయంలో కాకుమాను, పెదనందిపాడు మండలాలకు సంబంధించి వీవోఏలు, సీసీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆన్‌లైన్ వ్యాపారాలు, ఆహార పదార్థాలకు సంబంధించి అవకాశాలను పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు శ్రీనివాసరావు, సుందరి, లలిత, ధనమ్మ, అరుణ, హెచ్‌డీ సుబ్బారావు, శివయ్య, రాజుపాలెం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బీటెక్ పరీక్షలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో బీటెక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీతో పాటు బాపట్ల, గుంటూరు కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు అసౌకర్యాలు కలుగకుండ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల సమన్వయకర్త ఆచార్య ఎం. సుబ్బారావు తెలిపారు. ఈ క్రమంలో ఆయన యూనివర్సిటీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎటువంటి మాస్ కాపీలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇన్విజిలేటర్లకు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు హాల్ టికెట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న క్యూరీ, ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-గుంటూరు

సివిల్ సర్వీసెస్ పరీక్షలైన ఐఎఎస్, ఐపిఎస్ మొదలైన సర్వీసులు భారత దేశంలో అత్యున్నత ఉద్యోగాలని, వాటిని సాధించాలంటే పాఠశాల స్థాయి నుండి అవగాహన పెంచుకోవాలని ఎం.క్యూరీ పేర్కొన్నారు. శనివారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో కెవిఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ ఆధ్వర్యంలో 'సివిల్ సర్వీసెస్-ప్రాథమిక అంశాలు' పుస్తకాన్ని క్యూరీ ఆవిష్కరించి ప్రసంగించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ డిగ్రీ విద్యార్హతతో సివిల్ సర్వీసెస్ పరీక్ష రాయొచ్చని, పాఠ్యపుస్తకాలతోపాటు, పాఠశాల స్థాయి నుండే దినపత్రికలు చదువుతూ కరంట్ అఫైర్స్ అధ్యయనం చేయాలని చెప్పారు. సివిల్ సర్వీసెస్ పరీక్ష ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూ అనే మూడు దశల్లో జరుగుతుందన్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన ఉద్యోగులు అందరూ సివిల్ సర్వీసెస్ ఎంపికైన వారేనని చెప్పారు. కార్యక్రమంలో సన్ అధ్యక్షులు కె.యశ్వంత్, సాయిరాం, ఆశిష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.కళాధర్, జెవివి నాయకులు బి.ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నృత్యప్రదర్శనలో విద్యార్థినులు

ఘనంగా శ్రీవిజేత హైస్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక ఏటి అగ్రహారంలోని శ్రీవిజేత హైస్కూల్ 31వ వార్షికోత్సవ శనివారం ఎ.టి.అగ్రహారంలోని ఎంఎన్‌ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొని మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా శ్రీవిజేత హైస్కూల్ డైరెక్టర్ సిహెచ్ శ్రీహరి ఎంతోమంది విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దారన్నారు.అంతేకాకుండా శ్రీ విజేత సేవా సంఘం ద్వారా ఎంతో మంది నిరుపేదలకు ఆహారాన్ని పంపిణీ చేస్తున్నారని, కరోనా సమ యంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో ఈ పాఠశాల మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని అన్నారు. అనంరతం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ, తాళ్ల వెంకటేష్, విజయ్ ప్రకాష్ , అడపా మాణిక్యాలరావు, మేకల రవీంద్రబాబు ప్రిన్సిపల్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

మలినేని కాలేజీలో ముగిసిన హ్యాకథాన్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏఐ అండ్ ఐఓటీ 36 గంటలు హ్యాకథాన్ కార్యక్రమం ఉల్లాసంగా ముగిసింది. ఈకార్యక్రమంలో మూడవ సంవత్సరం, రెండవ సెమిస్టర్ చదువుతున్న 140 మంది ఇసిఇ విభాగం విద్యార్థులు పోటీ పడ్డారు. వ్యవసాయం, ఆరోగ్యం, పారిశ్రామిక రంగాలలో ఎదురవుతున్న సమస్యలకు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్(కృత్రిమ మేధస్సు), ఐఓటీ రంగాలను జోడించి వినూత్న పద్ధతులలో పరిష్కారాలను అందించారు. ఈ కార్యక్రమానికి మేక్ స్కిల్ట్ నుంచి మెంటార్లు హాజరయ్యారు. న్యాయ నిర్ణేతలుగా కే. రోహిత్ రవితేజ, డబ్ల్యూ ఎఫ్‌యు టెక్నాలజీస్ ప్రేవేట్ లిమిటెడ్ సీఈఓ సుంకవల్లి రాజేష్ ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు విభాగాధిపతి డాక్టర్ డి.విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలపై అసంతృప్తి !

విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఛార్జీల పెంపునకు రంగాలకు అతీతంగా ప్రజలు మండిప డుతున్నారు. గతంలో భారీగా సంక్షేమ పథకాలు అమలు చేసినా వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు, చెత్త పన్ను వంటి అసంబద్ధమైన చర్యలపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి ఏర్పడింది. ఫలితంగా ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం మూటగట్టుకుంది. అప్పట్లో ప్రజల్లో ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకునేందుకు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలకు భరోసా ఇచ్చారు. తీరా అధికారంలోకి రాగానే ఆరు నెలలు తిరగకుండానే విద్యుత్ వినియోగంతో సంబంధం లేకుండా ఛార్జీల పెంపునకు పచ్చజెండా ఊపారు. విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ఇచ్చిన నివేదికకు అనుగుణంగా సర్దుభాటు పేరుతో ఛార్జీల పెంపునకు టిడిపి కూటమి ప్రభుత్వం అంగీకరించింది. డిసెంబరు 2 నుంచి జారీ అయిన బిల్లుల్లో ఈపెంపు వర్తింప చేశారు. 2022లో వినియోగించుకున్న విద్యుత్‌కు ఇప్పుడు అదనపు భారం మోపారు. అలాగే వచ్చే జనవరి నుంచి మరో భారం మోపడానికి సన్నద్ధం అవుతున్నారు.

ఇప్పటికే వామపక్షాలు విద్యుత్ ఛార్జీలపై భగ్గుమంటున్నాయి. ప్రజల్ని సమీకరించి ఆందోళనలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వైసిపి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసనలు తెలిపింది.విద్యుత్ కార్యాలయాల ఎదుట శుక్రవారం నిర్వహించిన ధర్నాకు ప్రజలు భారీగానే తరలివచ్చారు. ఈ పరిణామం కూటమి నాయకులను మింగుడు పడటం లేదు. వినియోగంతో సంబంధం లేకుండా ఛార్జీల భారం మోపుతున్నారన్న వాదనను టిడిపి,జనసేన నాయకులు ఖండించ లేకపోతున్నారు. ఇందుకు కారణం మాజీ ముఖ్యమంత్రి జగన్ అని పైకి చెబుతున్నా ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ఎలా తట్టుకోవాలో వారికి అర్థం కావడం లేదు.

గుంటూరు ఎటి అగ్రహారంలో ఒక ఇంటికి నవంబరు నెలలో కేవలం 9 యూనిట్లు మాత్రమే వినియోగం జరగ్గా రూ.397 బిల్లు వచ్చింది. వినియోగంతో సంబంధం లేకుండా 2022 ఏప్రిల్ నెలకు సంబంధించిన అదనపు భారం రూ.326 వేయడం వల్ల ఈ వినియోగదారుడి బిల్లు రూ.397గా వచ్చింది. ఇలా ఇల్లు తాళం వేసుకుని వెళ్లిన వారికి కూడా అదనపు భారం నుంచి తప్పించుకోలేక పోతున్నారు. ఒక్కో వినియోగదారుడిపై సగటున నెలకు 300 నుంచి రూ.500 వరకు భారం పడనుంది. మరోసారి అదనపు సర్దుబాటు పేరుతో భారం కొనసాగింపును ప్రజలు తప్పుపడుతున్నారు.ఉమ్మడి జిల్లాపై రూ.650 కోట్ల వరకు భారం పడింది.ఉమ్మడి గుంటూరు జిల్లాలో 18 లక్షల మంది వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మోపనున్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తే లేదని చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపుతున్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తామని అదనంగా సూపర్ సిక్స్, మరో మేనిఫెస్టో కూడా అమలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆచరణలో అందుకు భిన్నంగా వైసిపి బాటలోనే అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ఛార్జీల భారం మోపుతున్నారని ఇప్పటికే విమర్శలు పెరుగుతున్నాయి.గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి ఛార్జీల భారం మోపిందని, ఎన్నికల హామీలు అరకొరగానే అమలు చేసి భారం మోపడాన్ని వైసిపి నేతలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. వైసిపి హయంలో ట్రూ అప్ ఛార్జీలతో పాటు అదనపు సర్దుబాటు ఛార్జీల వసూలును 'బాదుడే బాదుడు' అంటూ ఊరూవాడ అప్పటి ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేసిన కూటమి నాయకులు ఇప్పుడు మళ్లీ వైసిపి బాటలోనే ఛార్జీలు పెంచడం, ఈ నెపాన్ని వైసిపిపై మోపి చేతులు దులుపుకొంటున్నారు.

2014 నుంచి 2019 మధ్య టిడిపి ప్రభుత్వ నిర్వాకం వల్లే తాము అదనపు భారం వేయాల్సి వస్తుందని అప్పటి సిఎం జగన్ చెప్పేవారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వ నిర్వాకం వల్లే ఛార్జీల సర్దుబాటు (పోటు)ను అమలు చేయాల్సి వస్తుందని చెబుతోంది. రెండు ప్రభుత్వాలు ప్రజలపై అదనపు భారం మోపేందుకు ప్రాధాన్యత ఇచ్చాయని ప్రజల్లో చర్చ జరుగుతోంది.

(ఎ.వి.డి.శర్మ)

వీక్షణం

మెడికల్ కళాశాలలో వైద్యులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ సమగ్ర వైద్యశాల నాట్కో క్యాన్సర్ సెంటర్ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆంకాలజి ఆధ్వర్యంలో గుంటూరు వైద్య కళాశాల లోని ఎనాటమీ విభాగం లో శనివారం లాప్రస్కోపిక్ సూచరింగ్ , చిన్న ప్రేగు, పెద్ద ప్రేగు, పంక్రీస్ అనాస్టోమోసిస్ ప్రక్రియ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఇంగ్లాండ్ లో స్థిరపడి అక్కడి ప్రముఖ వైద్యశాలల లో ఖ్యాతి గాంచిన శస్త్ర చికిత్స నిపుణుడు గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ సోమయ్య ఆరూరి హైదరాబాద్ కాంటినెంటల్ హాస్పిటల్ రోబోటిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ గణేష్ గొర్తి లు వర్క్ షాప్‌లో తమ అనుభవాలు యువ వైద్యులకు అందించారు. జనరల్ సర్జరీ మరియు సర్జికల్ ఆంకోలజీ విభాగాలకు చెందిన డాక్టర్లు , డాక్టర్ పద్మశ్రీ , డాక్టర్ జాహ్నవి , డాక్టర్ వెంకారెడ్డి , డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు పాల్గొన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి , సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు. వర్క్ షాప్‌లో ఇంట్రావుపెరేటివ్ అల్ట్రాసౌండ్ వాడుతూ లివర్ ఆపరేషన్స్ నిర్వహించటాన్ని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 60 మంది వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్జికల్ ఆంకోలాస్ట్ డాక్టర్ జాహ్నవి మాట్లాడుతూ , ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ విధంగా శిక్షణ ఇవ్వడం ఇదే ప్రథమం అన్నారు. ఈ విధమైన శిక్షణ యువ వైద్యులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

చలపతి కాలేజీలో ఫార్మా క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

బహుమతులు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

లాంలోని చలపతి ఫార్మసీ కళాశాలలో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఫార్మకో ఎకనామిక్స్ అండ్ రీసెర్చ్ ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ స్టూడెంట్ చాప్టర్, ఐపిఎ లాం వారి సహకారంతో శనివారం జాతీయస్థాయి ఫార్మసీ క్విజ్-2024 పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో మలేషియా క్వెస్ట్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ కొట్ర, సొల్యూషన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సైన్సెస్ సైకాలజిస్ట్ కౌన్సిలర్ డాక్టర్ బి.నగేష్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డాక్టర్ విజయ్ కొట్ర మాట్లాడుతూ ఒక వైద్యుడు ఏదైనా వ్యాధికి తగిన ఔషదాలను మాత్రమే సూచించగలడని, తర్వాత ఆ ఔషదాలను ఏ విధంగా వినియోగించాలి, ఎప్పుడు ఎంత వాడాలి, తదితర వివరాలను ఫార్మసిస్టులు తెలియజేస్తారన్నారు. కావున వ్యాధిగ్రస్తునిపై వైద్యుని కంటే ఫార్మాసిస్టుల పాత్ర కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆరోగ్యకరమైన అద్భుతమైన ప్రపంచాన్ని సష్టించగలిగే బాధ్యత ప్రతి ఫార్మసిస్టు చేతిలో ఉందని అన్నారు. డాక్టర్ నగేష్ మాట్లాడుతూ వ్యాధికారకమైన అనేక రుగ్మతలను పారద్రోలేటటువంటి నూతన ఔషదాలను ఆవిష్కరణ, తయారీ ఒక్క ఫార్ముసిస్టుల వలన సాధ్యపడుతుందని, కావున ఫార్మసిస్టులు అకుంఠిత దీక్షతో సేవాభావంతో సహనం కలిగి ఉండాలన్నారు. ప్రిన్సిపల్ రామారావు మాట్లాడుతూ క్విజ్ పోటీలలో 12 కళాశాలల నుండి 52 టీంలు పాల్గొన్నాయన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందచేశారు.

సెల్‌ఫోన్లతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టిజెపిఎస్ విద్యార్థులు

స్థానిక టి.జె.పి.ఎస్. పీజీ కాలేజి ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు శనివారం స్థంబాలగరువులోని పుల్లయ్య ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సెలఫోన్ల ఉపయోగం సరిగా తెలియకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి, సైబర్ క్రైమ్ వలలో పడకుండా ఎలా ఉండాలో పి.పి.టి ద్వారా అవగాహన కల్పించారు. సెలఫోన్‌లో ఉండే యాప్స్ గురించి, అవగాహన లేని వెబ్‌సైట్ లింకుల గురించి, వాటిని క్లిక్ చేయటం వల్ల కలిగే అనర్థాల గురించి, సైబర్ నేరాల గురించి కళాశాల విద్యార్థులు వివరించారు. కావున సెలఫోన్ ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్‌సి విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి అభినందనించారు.